జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 7 సంచిక 308 | హైదరాబాద్, జనవరి 20 శనివారం 2024 | 8 పేజీలు | వెల : 5.00

# రేవంత్ దావోస్ టూర్ సక్సెస్

## రూ.40,232 కోట్ల పెట్టబడులు.. 200 సంస్థలతో సంప్రదింపులు..



దావోస్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయి. ఇన్వెస్టర్లను ఆకర్షించే విషయంలో తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించాయి. తెలంగాణకు భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి బృందం.. రూ.40,232 కోట్ల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారు. మూడు రోజుల పర్యటనలో వివిధ కంపెనీలకు చెందిన 200 మంది ప్రతినిధులతో సమావేశమయ్యారు. గత ఏడాదిలో వచ్చిన పెట్టుబడులతో పోలిస్తే ఈసారి రెండింతలు పెరిగాయి. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో రూ. 12,400 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు అదానీ గ్రూప్ ముందుకు వచ్చింది. నాలుగు రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వంతో అదానీ గ్రూప్ అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసింది. అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ, ఇంధన రంగంలో ఐదువేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడతామని అదానీ హామీ ఇచ్చారు. అదానీ గ్రూప్ తోపాటు, JSW, వెబ్ వర్క్స్, టాటా టెక్నాలజీస్, BL ఆగ్రో, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, గోడి ఎనర్జీ, అరజెన్ లైఫ్ సైన్సెస్, ఇన్నోవెరా ఫార్మాస్యూటికల్స్, క్యూ సెంట్రియో, సిస్ట్రా, ఉబర్, ఓ9 సొల్యూషన్స్ తదితర కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి. JSW ఎనర్జీ తెలంగాణలో ఏకంగా రూ.9,000 కోట్ల పెట్టుబడితో 1,500 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యంగల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఆ సంస్థ ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. సీఎం రేవంత్‌తో JSW గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ సమావేశమైన అనంతరం ఈ మేరకు ఒప్పందం చేసుకున్నారు. ఇక గోడి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తెలంగాణలో రూ.8,000 కోట్ల పెట్టుబడితో ఆర్ అండ్ డీతోపాటు గిగా సేల్ బ్యాటరీ సెల్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఇక రాష్ట్రంలోని 50 ఐటీఐలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు టాటా గ్రూపు ముందుకొచ్చింది. వీటిలో కొత్త కోర్సులు, మాస్టర్ ట్రైనర్ల నియామకానికి రూ.1500 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. మరికొన్ని సంస్థలు కూడా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ఫోరమ్ లలో మాట్లాడారు. చిన్న, సన్నకారు రైతుల పక్షాన నిలబడాలని ప్రపంచ దిగ్గజ కంపెనీలకు పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ప్రక్రియకు సహకరించాలని కోరారు. మరో సదస్సులో మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఆసియా మెడికల్ టూరిజం రాజధానిగా మార్చడానికి హెల్త్ కేర్ ను సాఫ్ట్ వేర్ తో సమ్మిళితం చేయాలన్నారు. (మిగతా 2లో..)

# ప్రధాని మోదీ భావోద్వేగం

### బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ కంటతడి



**ముంబై:** ప్రధాని నరేంద్ర మోదీ పీఎం ఆవాస్ యోజన స్కీమ్ కింద లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తూ కూసింత భావోద్వేగానికి గురయ్యారు. తన బాల్యాన్ని గుర్తు చేసుకుని కంటతడి పెట్టారు. మహారాష్ట్రలోని సోలాపూర్‌లో 90 వేల మంది నిరుపేదలకు పీఎం ఆవాస్(అర్బన్) కింద ఆయన ఇళ్లు అందజేశారు. "లబ్ధిదారులకు అందజేసిన ఇళ్లను చూసినపుడు నాకు ఒకటి గుర్తొచ్చింది. చిన్నతనంలో నాకు ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం ఉంటే బాగుండనిపించింది. అయితే ఇప్పుడు ఇంత మంది లబ్ధిదారుల ఇంటి కల నిజమయినందుకు సంతృప్తిగా ఉంది. వాళ్ల ఆశీర్వాదాలే నాకు పెద్ద ఆస్తి."అనిగద్గద స్వరంతో మోదీ మాట్లాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మోదీ గ్యారెంటీ అంటే ఇచ్చిన గ్యారెంటీని పూర్తి చేయడమే అని చెప్పారు.

# బిల్కిస్ బానో కేసు నిందితుల పిటిషన్లను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : బిల్కిస్ బానో కేసులో నిందితుల పిటిషన్‌లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌లకు విచారణ అర్హత లేదని జస్టిస్ బివి.నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. గడువును పొడిగించేందుకు నిరాకరిస్తూ, ఆదివారంలోగా నిందితులు జైలులో లొంగిపోవాలని ఆదేశించింది. మీ వ్యవహారాలను చక్కదిద్దుకునేందుకు మీకు ఇప్పటికే రెండు వారాల సమయం ఇచ్చామని, ఇకపై గడువును పొడిగించలేమని ధర్మాసనం పేర్కొంది. బిల్కిస్ బానో కేసులో 11 మంది నిందితుల్లో ఒకరైన గోవింద్ బాయ్ నాయ్ సహా మరో ఇద్దరు జైలులో లొంగిపోయేందుకు మరికొంత సమయం కావాలని సుప్రీంకోర్టును కోరిన సంగతి తెలిసిందే. కుటుంబ బాధ్యతల రీత్యా తమకు మరికొంత సమయం ఇవ్వాలని పిటిషన్లలో పేర్కొన్నారు.2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడటంతో పాటు ఆమె మూడేళ్ల కుమార్తె సహా ఏడుగురు కుటుంబసభ్యులను హత్య చేసిన సంగతి తెలిసిందే. ఆ 11 మంది నిందితులను గుజరాత్ ప్రభుత్వం రెమిషన్‌పై విడుదల చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ జనవరి 22లోగా నిందితులు జైలులో లంగిపోవాలని ఈ నెల 8న ఆదేశించింది

# 'జమిలి ఎన్నికలు' రాజ్యాంగ విరుద్ధం..

### కమిటీని రద్దు చేయండి: ఖర్గే



దిల్లీ: 'ఒకే దేశం- ఒకే ఎన్నిక ఆలోచనను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, సమాఖ్య హామీలకు ఇది విరుద్ధంగా ఉందని పేర్కొంది..జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీ కి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈమేరకు లేఖ రాశారు. (మిగతా 2లో..)



## కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. 420 హామీలు : కేటీఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. అవి 420 హామీలు అని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. 'గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ గుల్ల అయ్యిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విఫలం అయ్యిందని అబద్ధాలు మాట్లాడించారు. అందుకే స్వేద పత్రం విడుదల చేశాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధిని పొందు పరిచాం. గణాంకాలు, ఆధారాలతో సహా వివరించాం. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా.. రూ. 2 లక్షల రుణం తెచ్చుకోండి అని పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ మాట్లాడారు. తుమ్మల నాగేశ్వర్ రావు రుణాలు వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. (మిగతా 2లో..)



# మూసీ ప్రక్షాళన!

### లండన్ లోని థేమ్స్ నది పరిశీలన

### నిర్వహణపై అక్కడి అధికారులతో భేటీ అయిన సీఎం రేవంత్, రాష్ట్ర అధికారులు

### 3 గంటల పాటు కొనసాగిన చర్చలు



హైదరాబాద్ ప్రజాపాలన ప్రతినిధి:

మూసీ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగనుంది. లండన్ లోని థేమ్స్ నదిని తలపించేలా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు అధికారులు దానకిషోర్ తో కలిసి ఇవాళ థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో లండన్ లో సీఎం సమావేశమయ్యారు. మూడు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో థేమ్స్ నది పరిరక్షణ, అభివృద్ధిలో ఏర్పడ్డ హార్డిల్స్ పై అడిగి తెలుసుకున్నారు. మూసీ నదిపై హైదరాబాదు నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానా పూల్ అత్యంత పురాతనమైనది. గోల్కొండను పాలించిన కుతుబ్ షాహీ వంశస్తుడైన ఇబ్రహీం కుతుబ్ షా 1578 లో నిర్మించాడు. ఈ వంతెన ఇప్పటికీ వాడుకలో ఉంది. నయా పూల్ వంతెన హైకోర్టు సమీపంలో అఫ్జల్ గంజ్ వద్ద ఉంది. ఇవికాక డబీర్‌పూరా, చాదర్‌ఘాట్, అంబర్‌పేట, నాగోల్, ఉప్పల్ కలాన్ (మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS
PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్,జనవరి 19 . ( ప్రజాపాలన ) : 2024 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన బాపూజీ హై స్కూల్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ హజరత్ అలీ, ప్రిన్సిపాల్ సయ్యద్ ముంతాజ్ అలి, సీనియర్ నాయకులు నర్సింగ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి



కుత్బుల్లాపూర్,జనవరి 19 . ( ప్రజాపాలన ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అటవీ భూముల పరిరక్షించాలని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ , అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ను సచివాలయంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అటవీ భూముల పరిరక్షణ , కొంపల్లి నుండి బహదూర్ పల్లి వరకు , గండిమైసమ్మ చౌరస్తా నుండి ప్రగతి నగర్ చౌరస్తా వరకు నిర్మించనున్న రోడ్డు మధ్యలో ఉన్న అటవీ భూముల సేకరణ అంశాల పట్ల చర్చించారు.

## శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారికి తలంబ్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, జనవరి 19, ( ప్రజాపాలన ) : గాజులరామారం శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారి జాతర ప్రారంభం సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీశైలం గౌడ్ కి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఇలవేల్పుగా భావించే శ్రీ చిత్తారమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలన్నారు. ప్రతి ఏటా జరిగే అమ్మవారి జాతరకు ఈ ఏడాది కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

**ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జెడ్పిటిసి అరిగెల**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 19 (ప్రజాపాలన ,ప్రతినిధి) : ఆదివాసీలు సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మి, జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం తిర్యాని మండలం దంతన్ పెల్లి గ్రామంలో "భీమన్న జాతర" మహొూత్సవాన్ని పురస్కరించుకొని" ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతరకు జిల్లాలోని పలు మండలాల ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సాంప్రదాయ బద్ధంగా పూజలు చేపట్టారు. మొదట ఆదివాసీలు గుస్సాడి లతో ఎమ్మెల్యే, జెడ్పిటిసి,లకు స్వాగతం పలికారు. ఆలయంలో ఆదివాసీలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, భీమన్న ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ప్రారంభించి, కొంతసేపు వారితో వాలీబాల్ పోటీలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆదివాసీలతో కలిసి సహాబంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆదివాసీలు, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాల పాటింపుతో సురక్షిత ప్రయాణం

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 19 : వాహనదారులు, పాదచారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, తద్వారా సురక్షితమైన ప్రయాణం చేసి గమ్యస్థానానికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్యతో కలిసి 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2024 బ్యానర్లు, గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, తద్వారా ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వేగ పరిమితిని మించి అతివేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని, కాపలా లేని రైల్వే క్రాసింగ్ వద్ద జాగ్రత్త పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జాగ్రత్త వహించాలని, వాహనాన్ని ఎడమ వైపు, కుడి వైపు వెళ్ళేప్పుడు తప్పనిసరిగా ఇండికేటర్లు ఉపయోగించాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు దారి ఇవ్వాలని తెలిపారు. విద్యాసంస్థల వాహనాలు విద్యార్థుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి విద్యా సంస్థలు తమ వాహనాలను ప్రభుత్వ ఉత్తర్వు 35 ప్రకారం ఫిట్నెస్ సర్టిఫికెట్ను ఎప్పటికప్పుడు పునరుద్దరించుకోవాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందకుండా వాహనాలను నడుపుతున్న విద్యాసంస్థల గుర్తింపు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన!



**మొదటిపేజీ తరువాయి**

వద్ద కూడా వంతెనలు ఉన్నాయి. హైదరాబాదు నగర శివార్లలోని పారిశ్రామిక ప్రాంతాలలో వెలువడిన పారిశ్రామిక వ్యర్థ పదార్థాలను నాలాల్లో వదలడం, గణనీయంగా పెరిగిపోయిన జనాభాతో నగరంలో మురికినీరును మూసీనదిలోకి వదలడంతో మూసీ ఒక మురికి కాలువగా మారింది. ప్రతిరోజూ జంటనగరాల నుంచి వెలువడుతున్న 350 మిలియన్ లీటర్ల మురికి నీరు, పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు నదిలో కలుస్తున్నవని అంచనా.

### థేమ్స్ తరహాలో అభివృద్ధి

లండన్ నగరంలోని థేమ్స్ నది తరహాలో మూసీ నదిని అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. అలా చేయడం ద్వారా నగర సుందరీకరణతో పాటు కాలుష్యం కోరల నుంచి హైదరాబాద్ ను బయట పడేయొచ్చని భావిస్తుంది. ఈ మేరకు ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ లో థేమ్స్ రివర్ అపెక్స్ బాడీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. తాము మూసీ అభివృద్ధి కోసం సహకరిస్తామని వారు తెలిపారు.

# రేవంత్ దావోస్ టూర్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

ఖరీదైన హెల్త్ కేర్ సేవల ఖర్చులను తగ్గించేందుకు అమెరికా, యూరప్ దేశాలు పని చేస్తున్నాయని అన్నారు. హెల్త్ కేర్ సేవలను అందరికీ అందుబాటులో ఉంచేందుకు, అధునాతన వైద్య సేవలను ప్రతి మారుమూల ప్రాంతాల ప్రజలకు చేరుకోడానికి డిజిటల్, సాంకేతికను ఉపయోగించాలని సీఎం అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమైన భారతీయ పారిశ్రామికవేత్తలు, గ్లోబల్ బిజినెస్ లీడర్లందరూ తెలంగాణలో కొత్త ప్రభుత్వం అనుసరించిన వ్యాపారం, స్నేహ దృక్పథానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు.దావోస్‌కు రావడం.. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన వ్యాపారవేత్తలను కలుసుకోవటం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'అభివృద్ధితో పాటు సంక్షేమం అందించాలంటే పెట్టుబడులు, వృద్ధి కలిసి రావాలి. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించేందుకు నిరంతరం మా ప్రయత్నం కొనసాగుతుంది. పారిశ్రామికవేత్తలందరూ హైదరాబాద్ కు రావాలి' అని స్వాగతం పలికారు.ఇక మూడు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని లండన్ చేరుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. లండన్‌లోని ప్రఖ్యాత థేమ్స్ నది అపెక్స్ గవర్నింగ్ బాడీ అధికారులతో సమావేశమయ్యారు. మూసీ నది ప్రక్షాళన ఒప్పందంపై చర్చించారు. థేమ్స్ నది నిర్వహణపై అధ్యయనం చేసి మూసీ నది ప్రక్షాళనలో అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నారు సీఎం. మూసీ నది ప్రక్షాళనపై పూర్తి సహకారం అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డికి తెలిపారు అధికారులు. మరోవైపు లండన్ అర్బన్ లేఅవుట్ అభివృద్ధిపై ఏరియల్ స్టడీ కోసం లండన్ షార్డ్ వ్యూను సందర్శించారు సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం నేత అక్బరుద్దీన్.

# కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. 420 హామీలు : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

లేకుంటే కేసులు పెట్టండి అని అంటున్నాడు. పత్రికల్లో కూడా వచ్చింది. ప్రియాంక గాంధీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెబితే, భట్టి విక్రమార్క భృతి ఇస్తామని చెప్పలేదని హరీష్ రావు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీ సాక్షిగా అబద్దం చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తెస్తామని హామీ ఇచ్చారు కానీ అది సాధ్యం కాదని మొన్న స్పష్టమైంది' అని కేటీఆర్ పేర్కొన్నారు.'కాంగ్రెస్ నోటికి ఎంత వస్తే అంత అనుకుంటూ హామీలు ఇచ్చారు. అందుకే 420 హామీలను అమలు చేసేదాకా విడిచి పెట్టం. ప్రధాని, అదానీ ఒక్కటని విమర్శలు చేసిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేడు ఆయనతోనే ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాహుల్ గాంధీ నిన్ననే అదానీని తిడితే, రేవంత్ రెడ్డి అదే సమయంలో దావోస్‌లో ఒప్పందం చేసుకున్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడిన కాంగ్రెస్, బీజేపీ నాయకుల అసలు రంగు బయట పడుతున్నది. కేసీఆర్ ఉన్నంత కాలం అదానీ ఇక్కడ అడుగు పెట్టలేదు. కానీ కాంగ్రెస్ రాగానే ఎలా అడుగు పెడుతున్నాడని కేటీఆర్ నిలదీశారు. ఇక హరీశ్ రావు నాయకత్వంలో కార్యకర్తలంతా క్రియాశీలకంగా పని చేయడంతో గత ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించాం. ఈ సారి కూడా మెదక్‌లో గులాబీ జెండా ఎగరబోతున్నది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. గత పదేళ్ళలో తెలంగాణ తరుపున గళం విప్పింది మన బీఆర్ఎస్ ఎంపీలు అనే విషయం మరచి పోవద్దు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన బలం, మన గళం, మన గులాబీ జెండా పార్లమెంట్‌లో ఉండాలి. లేకుంటే తెలంగాణ ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని. ఇదే విషయం ప్రజలకు చెప్పాలి. నిరాశ వీడాలి. బయటికి రావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల విధివిధానాలపై అవగాహన శిక్షణ కార్యక్రమం

**సొసైటీ చైర్మన్ తేల వెంకటరెడ్డి సహకారంతో పరీక్షల పై అవగాహన**



వైరా జనవరి 19 ప్రజాపాలన ప్రతినిధి: వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సొసైటీ చైర్మన్ పేర్ల వెంకట్ రెడ్డి సహకారంతో పరీక్షల పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని 8 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే యాన్యువల్ ఎగ్జామ్స్ పరీక్షకు సంసిద్ధంగా ఉండడం కోసం విద్యార్థులలో దాగి ఉన్న భయాన్ని పరీక్షలపై ఎలా రాయాలని అవగాహన కార్యక్రమం మాస్టర్ ట్రైనర్ సురేంద్ర, తాటిపల్లి సుధీర్ విద్యార్థులకు పరీక్షల పై అవగాహన ట్రైనింగ్ క్లాసులను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ సురేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన సదస్సు సొసైటీ చైర్మన్ తేల వెంకటరెడ్డి సహకారంతో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కలిగి ఉండేందుకు విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు సంసిద్ధంగా ఉండేందుకు అవగాహన శిక్షణ కార్యక్రమం అవసరమని అన్నారు. సంవత్సరంలో జూన్ నుంచి మొదలై మార్చి వరకు పాఠశాలలో జరిగే తరగతులపై అవగాహన కలిగి ఉంటారు కానీ పరీక్షలపై ఎలా రాసే విధానం మొదటగా కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు ఎటువంటి భయాందోళన చెందకుండా నేరుగా రాసే పరీక్షలపై ఏకాగ్రతగా ఉండాలని అన్నారు. ఇచ్చినటువంటి ప్రశ్నకు సరైన సమాధానం వ్రాయాలని కోరాడు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తానని లక్ష్యంతో పరీక్షకు హాజరుకావాలని భయాందోళనతో హాజరు కావద్దని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో దశలవారీగా పరీక్షలకు ఉపాధ్యాయులు సిద్ధం చేస్తారని అదే విధంగా రాబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండి ఉత్తీర్ణత శాతం సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## ధరణి పోర్టల్ రద్దు కోరుతూ 22న చలో ఏటూరు నాగారం

చర్ల జనవరి 19 ప్రజాపాలన ప్రతినిధి: ధరణి పోర్టల్ రద్దు కోరుతూ 22న చలో ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు.జి ఎ.స్పి ఆధ్వర్యంలో ధర్నా. చర్ల మండలం సికోత్తూరు గ్రామంలో విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ ధరణి పోర్టల్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుండి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు మేలు జరుగుతుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీ సేవలో ధరణి పోర్టల్ ను తీసుకువచ్చి రైతులకు మేలు కాదు కదా కీడు జరిగిందని అన్నారు.భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పటికీ ఒక తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థను రద్దుపరిచి ధరణి పోర్టల్ ద్వారా అద్భుతాలు సృష్టిస్తానని ప్రజలకు మాయ మాటలుచెప్పి విలువైన ప్రభుత్వ భూములను గిరినేతరులకు కట్టబెట్టారని ఆరోపించారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతం ఏజెన్సీలో 30 ఏళ్లుగిరిజనేతరులకు కానీ భూమి పట్టాలు తెల్ల కాగితం పసుపు కుంకుమ వారసత్వం పేరుతో మండలాల తాసిల్దార్లు ఏజెన్సీ భూమి చట్టాన్ని ఏమాత్రం పరిధిలోకి తీసుకోకుండా ఎడాపెడా పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు చేసారనీ ఆరోపించారు.రెండు లక్షల మంది రైతులకు రాష్ట్రంలో ధరణి సమస్యతో పట్టాదారు పాసుపుస్తకాలు రాక నానా గోస పడుతున్నారని ఒక రైతు భూమి మరొక రైతు పేరు మీద పాస్ పుస్తకాలు అయ్యాయని దీనిలో భాగంగా ఈనెల 22న ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలోతెల్లం సంతోష్ ఎస్ కార్తీక్ ఇర్ప అక్కమ్మ పాల్గొన్నారు.

# 'జమిలి ఎన్నికలు' రాజ్యాంగ విరుద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో పటిష్ఠమైన ప్రజాస్వామ్యాన్ని కొనసాగించా లంటే.. ఈ ఆలోచనను విరమించుకోవాలన్నారు. దీనికోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీని రద్దు చేయాలని కోరారు. "రాజ్యాంగాన్ని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేలా.. కమిటీ ఛైర్మన్ తన వ్యక్తిత్వాన్ని, మాజీ రాష్ట్రపతి కార్యాలయాన్ని దుర్వినియోగం చేసేందుకు కేంద్రాన్ని అనుమతించవద్దు. పార్టీ, దేశ ప్రజల తరఫున ఈమేరకు అభ్యర్థిస్తున్నా" అని ఖర్గే పేర్కొన్నారు. ఏకకాలంలో ఎన్నికల వంటి అప్రజా స్వామిక ఆలోచనల ద్వారా ప్రజల దృష్టిని మళ్లించ కుండా.. వారి ఆదేశాన్ని గౌరవించేలా ప్రభుత్వం, పార్లమెంట్, ఎన్నికల సంఘం కలిసి పని చేయాలన్నారు. మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ సైతం ఇటీవల 'జమిలి' భావనతో ఏకీభవిం చడం లేదని స్పష్టం చేసింది. 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'పై అధ్యయనం కోసం గతేడాది సెప్టెంబరులో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. అప్పటినుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించింది. ఈ అంశంపై మాజీ ఎన్నికల ప్రధానాధి కారులు, హైకోర్టుల మాజీ చీఫ్ జస్టిస్‌లతో కమిటీ ఛైర్మన్ రామ్‌నాథ్ కోవింద్ తాజాగా చర్చలు ప్రారంభించారు..

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మల్లు నందిని



ఎర్రుపాలెం జనవరి 19 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రుపలెం మండలం వరిధిలో చిన్నతిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మల్లు నందిని పూజలో నిర్వహించినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అందరూ ప్రజలందరికీ ఆరు గ్యారంటీలు త్వరలో అమలు జరుగుతుందని అందరికీ సుఖశాంతులతో ఆరోగ్యంతో ఉండాలని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుని వెళ్లాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ కమిటీ చైర్మన్ శ్రీ రంగ హనుమంతరావు దంపతులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు మరియు గుర్రాల శ్రీనివాసరెడ్డి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించినారు

## ఇల్లందలపాడు గ్రామంలో అయోధ్య అక్షింతలు పంపిణీ



మధిర రూరల్ జనవరి 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో నాలుగో వార్డ్ లో ఇల్లం దులపాడు గ్రామ ంలో అయోధ్య రామ మంది రం నుంచి వచ్చిన అటు వంటి స్వామివారి అక్షిం తలు శ్రీ అభయాం జనేయ స్వామి దేవస్థానం ఇల్లందులపాడు గ్రామంలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ స్వామివారి అక్షంతలు గ్రామంలో వితరణ చేయడం కోసం ఇంటింటికి తిరిగి రామ మందిరం అక్షింతలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోధ్య నుండి శ్రీరాముల వారి అక్షంతలు రావడం మా అదృష్టంగా భావిస్తూ అందరికీ ఆ రాములు వారి ఆశీస్సులు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు చైర్మన్ సూర్యదేవర కోటేశ్వరరావు వాసిరెడ్డి నాగేశ్వరావు స్వామినేని రామనాథం బోడెపుడి గోపీనాథ్ నీరుకొండ సుభాష్ బాబు గ్రామ పెద్దలు గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది

## మధిర రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీలో మెంబర్లు గా ఏలూరి నాగేశ్వరరావు



మధిర జనవరి 19 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మధిర రైల్వే స్టేషన్ కన్సల్టిటివ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు పలువురు అభినందనలు తెలిపారు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో అనేక పదవులు ఆశించాలని ప్రజాసేవకు అంకితం కావాలని వారు తెలిపారు బీజేపీ ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్, చిలువేరు సాంబశివరావులి బీజేపీ జిల్లా కార్యదర్శి, లిగుండా చంద్రశేఖర్ రెడ్డిలి మండల అధ్యక్షులు, మరియు లిపాపట్ల రమేష్లి పట్టణ అధ్యక్షులు మధిర, మమ్ములను నామినేట్ చేసినందుకు సంతోషిస్తూ.రైల్వే అసిస్టెంట్ డివిజనల్ కామర్షియల్ మేనేజర్, ఐ ఎస్ ఆర్ మూర్తికి, అందుకు సహకరించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడుగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి కి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, గల్లా సత్యనారాయణలి కి, భారతీయ జనతా పార్టీ శ్రేణులకి, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము,

## భరోసా సెంటర్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్ లో ఏర్పాటు చేయనున్న "భరోసా సెంటర్" భవనాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ "భరోసా" ఆపదలో ఉన్న మహిళలు మరియు పిల్లల కోసం సహాయ కేంద్రమైన భరోసా సెంటర్ ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 20, 21,తేదీలలో ఓటరు నమోదు శిబిరాలు

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఫోటో ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, తొలగింపుల కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు, శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 8, 2024 వరకు నిర్వహించనున్న ఫోటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2024ను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని,18 సం.లు వయస్సుకు జనవరి 1, 2024ను అర్హత తేదీగా నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితా సవరణలపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 18 సంలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే చర్యలు తీసుకోవడంతో పాటు దివ్యాంగులు, ట్రాన్స్జెండర్లు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన ప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, నూతన సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## కుత్బుల్లాపూర్ ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటా

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, జనవరి 19, ( ప్రజాపాలన ): అభివృద్ధికి మరోసారి పట్టం కడుతూ అఖండ మెజారిటీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. కృతజ్ఞత యాత్ర లో భాగంగా 8వ రోజు శుక్రవారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని గంపల బస్తీ, రాం రెడ్డి నగర్, డిపి. కాలనీ, ఎస్.ఆర్.నాయక్ నగర్, అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ సాయి నెస్ట్ అపార్ట్మెంట్స్ నందు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ ఈ గెలుపుతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఇంతటి అఖండ విజయంతో నాపై మరింత భాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో- ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, మన్సూర్ అలీ, ఎం.డి.ఇస్మాయిల్, రషీద్, నదీమ్, ఖాసిం, నవాజ్ భాయ్, రఫీక్, నస్రు భాయ్, శ్రీనివాస్, బాల రాజ్, వామన్, చంద్ర మౌళి, రాం చందర్, వెంకట్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, శేషా చారి, అజయ్, శ్రీనివాస్ రావు, అలోక్, భాస్కర్ రెడ్డి, రాజా రెడ్డి, డిపి కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా మియా, సభ్యులు వీరేశం గౌడ్, రంగస్వామి, సికిందర్, పుట్టి రాజు, ఆశ, పుల్లయ్య గౌడ్, వేణు, రాఘవరెడ్డి, సత్తన్న గౌడ్, శ్రీను, కనకాచారి, కోటేశ్వరరావు, జార్జ్, కాసిం, భాషా, మహేష్, రాజేష్, భాస్కర్ రెడ్డి, జహంగీర్, కిరణ్, శోభ, సీత మహాలక్ష్మి, అపురూప కాలనీ అసోసియేషన్ కార్యదర్శి వల్లభనేని రమణ, కృష్ణా రెడ్డి, సత్యనారాయణ, ఆదినారాయణ, సురేందర్ రెడ్డి, తిప్పా రెడ్డి, గణేషన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలి

**ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి**



ప్రజాపాలన, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, జనవరి 19. నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాను వినియోగదారులందరికీ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యుత్ లైన్లలో నష్టాలు కలుగకుండా, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా దృష్టి సారించడంతో పాటు విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ రాయితీలో భాగంగా ఎస్.సి., ఎస్.టి. వినియోగదారుల కుల ధృవీకరణ పత్రాలను యుద్ధ ప్రాతిపదికన సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 100 శాతం విద్యుత్ బిల్లులను వసూలు చేయాలని, ఇందు కొరకు అవసరమైన తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ ఆపరేషన్ డైరెక్టర్ మోహన్రెడ్డి, కమర్షియల్ డైరెక్టర్ సంధ్యారాణి, ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, ఎస్.ఈ. ఆర్. శేషారావు, డి.ఈ.లు, ఎ.డి.ఈ.లు, ఎ.ఈ.లు, అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా సి.ఎం. ఆర్. ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 19 : జిల్లాలో రైస్ మిల్లర్లకు కేటాయించిన సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్, జిల్లా మేనేజర్ గోపాల్తో కలిసి పౌర సరఫరాల శాఖ అధికారులు, రైసిమిల్లర్లతో సి. ఎం. ఆర్. ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 వానాకాలం సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ సంబంధిత సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిల్లులకు చేరుకొని మర పట్టించిన ధాన్యాన్ని సి.ఎం.ఆర్. డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లాల వారిగా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో పంపించాలని తెలిపారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని, రైస్ మిల్లులలో సి.ఎం.ఆర్. పెండింగ్ ఉన్నట్లయితే మళ్ళీ ధాన్యం కేటాయించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వలు అధికంగా ఉన్న రైస్మిల్లుల యజమానులు ఇతర మిల్లుల సమన్వయంతో లక్ష్యసాధనకు కృషి చేయాలని, అంతర్గత సమస్యలను పరిష్కరించుకొని లక్ష్యాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా, కూలీలు, ఇతర కారణాలు లేకుండా లక్ష్యసాధనకు కృషి చేయాలని, ప్రతి మిల్లుకు కేటాయించిన లక్ష్యాల వారిగా పరిశీలన చేసి సి.ఎం.ఆర్. పూర్తి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మిల్లు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మిల్లుల నుండి సి.ఎం.ఆర్. పంపించే వాహనాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలన చేయవలసి ఉ ంటుందని తెలిపారు. ప్రతి రోజు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ లక్ష్యాల సాధనపై పరిశీలన చేసి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఆర్ పి ఎస్ మందమర్రి మండల కమిటీ ఎన్నిక



మంచిర్యాల టౌన్, జనవరి 19, ప్రజాపాలన : ఎం ఆర్ పి ఎస్ మందమర్రి మండల నూతన కమిటీ శుక్రవారం సారంగపల్లి గ్రామంలో మండల ఇంచార్జ్ జీడీ సారంగం పట్టణ కన్వీనర్ చిలుముల రాజు కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ గుండా థామస్ మాదిగ, జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలోని మండలాలకు నూతన కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీకి ఎన్నికైన సభ్యులను అభినందించారు. మందమర్రి మండల గౌరవ అధ్యక్షులుగా రాజర్ల సరేష్, మండల అధ్యక్షులుగా ఆసంపల్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సుధాకర్, ఉపాధ్యక్షులుగా మెరుగు ప్రభాకర్, కార్యదర్శిగా ఆసంపల్లి అఖిల్, కోశాధికారిగా తైదల మారుతి లు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెరిక నరసయ్య, జిలకర శంకర్, అసంపల్లి అనిల్, మాదుగుల రాజకుమార్, అక్కపాక రాజకుమార్, ఆసంపల్లి రాంష్ కుమార్, బచ్చలి రాములు, బచ్చలి కిషోర్, గారె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న జిల్లాలో ఔత్సాహిక సినీ, టివి, దర్శకులు, రచయిత శిక్షణ శిబిరం

**టి.వి. దర్శకులు నాగబాల సురేష్కుమార్**



ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 19 :సినీ, టివి రంగాలలో ఔత్సాహికులకు ఈ నెల 20వ తేదీన జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మంచిర్యాల జిల్లా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఒక్క రోజు ఉచిత శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి టి.వి. దర్శకులు నాగబాల సురేష్కుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 3.30 గం?లకు మంచిర్యాలకు చేరుకొని జిల్లా కలెక్టర్, అధికారులతో సమావేశం అనంతరం సాయంత్రం 4 గం౹౹ల నుండి 5 గం.ల వరకు జరుగనున్న శిక్షణ శిబిరంలో పాల్గొంటారని తెలిపారు.

## జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలు

**జిల్లా సమన్యాయకర్త శారద**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఈనెల 19 నుండి 24 వరకు జరిగే జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలను జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జిల్లా సమన్యాయకర్త శారద చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ విద్యార్థులకు "బెటి బచావో బేటి పడావో " జాతీయ బాలికల దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి తెలిపారు. బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, అనంతరం విద్యార్థులతో సంతకాల సేకరణ, మరియు వారి చేత "భేటీ బచావో బేటి పడావో" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోమహిళా సాధికారత కేందం సిబ్బంది జెండర్ స్పెషలిస్ట్ రాణి, ఫైనాన్స్ లిటరసీ సాగర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భరత్ విద్యా సంస్థల క్యాలెండర్ను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం సతీమణి



మధిర జనవరి 19 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని భరత్ విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారంనాడు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి,రంగా హనుమంతరావు,పాటిబండ్ల సత్యం బాబు,కోనా దని కుమార్,దేవిశెట్టి రంగా,ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,నాగరాజు,పిఈటి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమాక పత్రం అందుకున్న కర్రే శ్రీశైలం



ప్రజాపాలన ప్రతినిధి షాబాద్‌లి షాబాద్ మండల కేంద్రంలోని స్టేడియంలో బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిళ దయానందరావు బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ ఆర్య రంగారెడ్డి జిల్లా బీఎస్పీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ బర్క కృష్ణ యాదవ్ చేతులు మీదుగా నియామాక పత్రం అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా కర్రే శ్రీశైలం మాట్లాడుతూ చేవెళ్ల అసెంబ్లీ ఉపాధ్యక్షులుగా ఉన్న నన్ను నా శ్రమను నా నిజాయితీని గుర్తించి నాకు రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు అదేవిధంగా రాబోయే రోజులలో బిఎస్పి పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని రాబోయే ఎన్నికలలో బహుజనులకు రాజ్యాధికారం దక్కే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ అడిషనల్ డీజీపీ రిటైర్ ఆఫీసర్ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుల ఆదేశాల మేరకు మహనీయులు కలలుగన్న సమ సమాజాన్ని సాధించటానికి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉన్నతమైనటువంటి పదవిని త్యాగం చేస్తూ బహుజనులకు రాజ్యాధికారం దక్కాలని చెప్పి రాజాధికారంతోనే విద్య వైద్యం అన్ని వర్గాల పేదలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో కృషి చేస్తున్నాడని అన్నారు కాబట్టి సమ సమాజం కోసం బహుజనులు అందరూ బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలి సాధించాలనే నినాదంతో అందరూ కలిసికట్టుగా ముందుకు పోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాజమహేంద్ర వర్మ చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షులు చందు అసెంబ్లీ కార్యదర్శి సుధాకర్ సెక్రటరీ ప్రభాకర్ షాబాద్ మండల నాయకులు మున్నూరు కాపు శ్రీనివాస్ పులిగోరు సతీష్ ఉపాధ్యక్షులు రవికుమార్ రమేష్ మన్మరి శ్రీశైలం పెండ్యాల చందు మాలగల్ల యాదయ్య బోకుల కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జెండా పండుగ



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : బషీరాబాద్ మండలంలో గురు శుక్రవారాలు జెండా పండుగను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాండూర్ శాసనసభ్యులు బి మనోహర్ రెడ్డి పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి జెండా పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను గ్యారెంటీ హామీలను నెరవేరుస్తున్నామని ఆరు గ్యారెంటీ ల పై సంతకాలు చేసి అమలు చేసేందుకు అధికారులతో పనులు చేయిస్తున్నామని అన్నారు. నిరుపేదలకు ఇల్లు నిర్మించు కొనేందుకు నిధులు ఇస్తామని ఆయన అన్నారు. రైతు బంధు పథకం ద్వారా రైతులకు డబ్బులను బ్యాంకు అకౌంట్లోవేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ రాము నాయక్ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ అజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బషీరాబాద్ మండలంలోని ఎక్కు మై, నీలపల్లి నావల్గా, కాసిం పూర్, కో త్లాపూర్ తదితర గ్రామాలలో జెండా పండుగను వైభవంగా జరుపుకున్నారు. పలుచోట్ల ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు.

# కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారిని పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి కార్పొరేటర్ చేతన



మేడిపల్లి, జనవరి 19 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ హబ్సిగూడ డివిజన్ రామ్ రెడ్డి నగర్లో నివసించే సంతోష్, సంధ్య కూతురు కృతి ఇంటిముందు ఆడుకుంటూ ఉండగా కుక్క దాడి చేసి చిన్నారి మోహం ,చెవి దగ్గర పలు చోట్ల కాటు వేసీ తీవ్రముగా గాయపరిచింది. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మలక్ పేట యశోద హాస్పిటల్ లో అ చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు బీవీ చారీ, ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి, కాలేరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలు



మంచిర్యాల టౌన్, జనవరి 19, ప్రజాపాలన : అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో మహా యాగం జరుగనున్నట్లు సీనియర్ కౌన్సిలర్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాస గృహంలో మీడియా సమావేశం లో వారు మాట్లాడారు. 20వ తేదీన శ్రీ విశ్వనాథ ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. పురవీదుల గుండా సాగిన శోభయాత్ర యాగ స్థలమైన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వరకు చేరుకుంటుందని తెలిపారు. యాగం తో పాటు సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని అన్నారు. 20, 21, 22వ తేదీ వరకు యాగ క్రతువు జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరారు. మంచిర్యాల నియోజకవర్గములో ప్రేమ్ సాగర్ రావు నాయకత్వం లో రామ రాజ్యపాలన జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత: ఎఫ్ఆర్ఓ అప్పలకొండ



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ రేంజ్ పరిదిలోని చిర్రకుంట సెక్షన్ లో శుక్రవారం ఉదయం అటవీ అధికారులు అక్రమ కలప పట్టుకున్నారు. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు మండలంలోని భవానినగర్ నుండి వస్తున్న టాటా ఇండికా విస్టా కారు నెంబర్ (టీఎస్08 యుబి3974) వాహనంలో అక్రమంగా కలప తరలిస్తుండగా సెక్షన్ అధికారి సాయి చరణ్ పరండే తన బృందంతో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. తనిఖీల్లో 12 కలప దుంగలు పట్టుకున్నారని, వాటి విలువ సుమారు రూపాయలు 50 వేలు ఉంటుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో బీటు అధికారులు ఎం.శ్రీనివాస్, రాజేష్, మహేష్, శ్రీనివాస్, లు పాల్గొన్నారు.

# ఉప్పల్ నుంచి అయోధ్యరామయ్యకు వెండి యజ్ఞోపవీతములు

## సల్ల వీరారెడ్డి, సల్ల సుధీర్ రెడ్డిలు బహూకరణ



మేడిపల్లి, జనవరి 19 (ప్రజాపాలన ప్రతినిధి ): అయోధ్య రామాలయంలో కొలువు తీరబోతున్న రామ, లక్ష్మణ్, ఆంజనేయ స్వాముల కోసం వెండి యజ్ఞోపవీతాలు ఉప్పల్లో తయారు చేయబడ్డాయి. వాటిని త్వరలో విగ్రహమూర్తుల అలంకరణకు యజ్ఞోపవీతాలు అయోధ్యకు తరలివెళ్లనున్నాయి. ఎంతో భక్తి శ్రద్ధలతో సల్ల వీరారెడ్డి, సల్ల సుదీర్ రెడ్డి కుటుంబ సభ్యులు వెండి, స్వచ్ఛమైన ముత్యాలతో తయారు చేయించిన యజ్ఞోపవీతాలు. స్వయంగా ఆ కుటుంబ సభ్యులు అయోధ్యకు వెళ్లి దేవతా మూర్తులకు బహూకరించనున్నారు. ఈనెల 22న అయోధ్యలోని రామ మందిరంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనున్న సంగతి తెలిసిందే. అదే రోజు సల్ల కుటుంబ సభ్యులు తయారు చేయించిన యజ్ఞోపవీతాలు శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మణస్వామి, ఆంజనేయ స్వామిలకు బహూరించనున్నారు. అందులో భాగంగా శుక్రవారం సల్ల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి దేవాలయంలో వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి కన్నయ్య పంతులు, రాఘవేంద్ర పంతులు సతీష్, నవీన్ ,రాహుల్ పంతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పోగుల దయాకర్ రెడ్డి, ఆకుల మహేందర్, పబ్బతి శేఖర్ రెడ్డి, గడ్డం పాపిరెడ్డి, గుడి మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, నిరంజనా చారి, జట్ట కిషోర్, గోపు సదానంద్, పల్లె రాజ్ కుమార్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, అన్య బాలకృష్ణ, రోమాకర్ రెడ్డి, సోమిరెడ్డి, మోహన్ రెడ్డి, ఆకిటి బాల్ రెడ్డి, మాస శేఖర్, కోళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 19 (ప్రజాపాలన,ప్రతినిధి) : వన్యప్రాణుల కోసం వేటగాళ్లు పంట పొలాల్లో, అటవి ప్రాంతాల్లో, విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. దొంగతనంగా విద్యుత్ తీగలు అమర్చడం వలన అవి జంతువులు, మనుషుల, ప్రమాదాలకు దారితీస్తున్నాయని అన్నారు. ఇటీవల సిర్పూర్ మండలంలోని చాప్రి గ్రామ సమీపంలో కొందరు వ్యక్తులు అటవీ జంతువుల వేట గురించి కరెంటు వైర్ పెట్టడంతో ఒక వ్యక్తి చనిపోయాడని, అతని మరణానికి కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేశామని అన్నారు. ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి విద్యుత్ వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై ఐపీఎస్ సెక్షన్ 304 -11, ఇండియన్ ఎలక్ట్రిసిటీ యాక్ట్ 135 కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



కుత్బుల్లాపూర్,జనవరి 19, ( ప్రజాపాలన ) : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను ఎమ్మెల్యే నివాసం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలనీల్లో నెలకొని ఉన్న పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అదే విధంగా పలు శుభకార్యాలయాలకు హజరు కావాలని ఆహ్వానించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

























# బీజేపీలో టిక్కెట్ల కోసం లొల్లి....



హైదరాబాద్, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బీజేపీలో అప్పుడే ఎంపీ టికెట్ల కోసం నేతల మధ్య లొల్లి మొదలైంది. కరీంనగర్, మహబూబ్ నగర్, మల్కాజ్గిరి, జహీరాబాద్ , చేవె?ళ్ల నియోజకవర్గాల్లో నేతల మధ్య పోటీ నెలకొన్నది. కరీంనగర్లో సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్కు తిరిగి టికెట్ ఇవ్వద్దంటూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి గతంలో సన్నిహితుడనే ముద్రపడ్డ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, ఆ నియోజకవర్గానికి చెందిన మరో సీనియర్ నేత సుగుణాకర్ రావుతో పాటు స్థానిక నేతలు కొందరు ఇటీవల ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి సంజయ్ ఓడిపోయినందున తిరిగి పార్లమెంట్ టికెట్ ఆయనకు ఇవ్వొద్దనేది అక్కడి అసమ్మతి నేతల డిమాండ్. ఇక్కడి నుంచి పోటీకి ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన రాష్ట్ర బీజేపీలోని ఓ కీలక నేత ప్రయత్నాలు ప్రారంభించారు. మల్కాజిగిరి టికెట్ కోసం నేతల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పార్టీ మధ్య ప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మురళీధర్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బీసీ నేత తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్.. ఇలా ఎవరికి వారే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈసారి ఇక్కడి నుంచి పోటీ చేసేది నేనే.. అంటూ ఎవరికి వారు ప్రచారం చేసుకోవడంతో క్యాడర్లో అయోమయం నెలకొంది. తాజాగా రాష్ట్ర బీజేపీ మరో కీలక నేత ఈటల రాజేందర్ కూడా కూడా నేను సైతం..అంటూ బహిరంగంగానే ప్రకటించడంతో మల్కాజిగిరి టికెట్ పోరు కమల దళంలో ఆసక్తికరంగా మారింది. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మిగతా వారు అసంతృప్తికి గురవు తారు.మహబూబ్ నగర్ సీటుపై కూడా తెలంగాణ పార్టీలో గా చర్చ సాగుతోంది. ఇక్కడి నుంచి పోటీకి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి నువ్వా నేనా అన్నట్లుగా ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. 2019లో ఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన ఆమె ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. కమలం పార్టీ గుర్తు కింది స్థాయి వరకు వెళ్లకపోవడంతోనే తాను ఓటమి పాలయ్యాయని అరుణ చెబుతున్నారు. అయితే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు డీకే అరుణ. ఇదిలాఉండగా.. గతంలో బీజేపీ, ఃఖీః నుంచి జితేందర్ రెడ్డి ఎంపీగా పనిచేశారు. ఈసారి జరగనున్న లోక్సభ ఎన్నికల్లో తనకే ఎంపీ టికెట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలని కల్వకుర్తి ఆచారి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. కల్వకుర్తి నుంచి ఆచారి బీజేపీ ఎమ్మెల్యేగా ఆరుసార్లు పోటీచేశారు. అయితే ఈసారి ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆయన బీజేపీ పెద్దలను కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే మహబూబ్నగర్ నుంచి ఎవరికి బీజేపీ ఎంపీ టికెట్దక్కుతుందనేది స్థానికంగా ఆసక్తి నెలకొంది.తెలంగాణలోని చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కోసం నేతల లాబీయింగ్ అనే అంశం చర్చనీయాంశమవుతోంది. ఎవరె వర్ని లాబి యింగ్స్ చేసినా కూడా చేవేళ్ల నుంచి బీజేపీ టికెట్ తనకే దక్కుతుందని కొండా విశ్వేశ్వర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయితే 2014లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన కొండ విశ్వేశ్వర రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు కొండా విశ్వేశ్వర రెడ్డి. ఇక 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓట మిపాలయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీని కూడా వీడి చివరికి 20 20లో బీజేపీలోకి చేరిపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చెవెళ్ల పార్ల మెంట్ పరిధిలో పట్టుబట్టి మరి తన వర్గీయులకు కొండా టికెట్లు ఇప్పించుకున్నారు. మరోవైపు దేవేందర్ గౌడ్ కుమారుడు విరేందర్ గౌడ్ కూడా చేవేళ్ల టికెట్ ఆశిస్తు న్నారు. 2014లో టీడీపీ-బీజేపీ చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేసిన విరేందర్ గౌడ్ మూడో స్థానంలో నిలిచారు. మల్కాజిగిరి లేదా చేవెళ్లే సీట్లలో ఒకటి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీలో ఈసారి పోటీ పెరిగింది. ఒకప్పుడు బీజేపీలో ఎమ్మెల్యే, ఎంపీ క్యాండిడేట్ల కోసం వెతకాల్సిన పరిస్థితి ఉంటే.. ఇప్పుడు క్యాండిడేట్లు పెరిగి టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ఆదిలాబాద్ చరిత్రలోనే 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మొదటిసారి ఎంపీ సీటు గెలిచిన బీజేపీ.. ఆ సీటు దక్కించుకునేందుకు వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం ఆదిలాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ సోయం బాపురావు మరోసారి పోటీ చేయాలని ఆశిస్తుండగా, మరికొందరు లీడర్లు టికెట్ కోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్తో పాటు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేశ్ బాబు పేర్లు సైతం వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి ముథోల్ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రమేశ్బాబు అది రాకపోవడంతో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే రామరావు పటేల్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మద్దతుతో ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.జహీరాబాద్ సీటుపై కూడా బీజేపీలో పోటీ తీవ్రంగానే ఉంది. ఇక్కడి నుంచి పోటీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తి చూపిస్తున్నట్లు పార్టీలో చర్చ సాగుతోంది. అయితే బీజేపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ కూడా తాను పోటీ చేస్తానని బహిరంగంగానే ప్రకటించారు. ఇక్కడ లింగాయత్ సామాజిక వర్గం ఓట్లు పెద్ద సంఖ్యలో ఉండటంతో ఆ వర్గానికి చెందిన నేత ఒకరు పోటీకి ఆసక్తి చూపడంతో టికెట్ ఎవరికి దక్కనుందనే చర్చ పార్టీలో సాగుతోంది. ఇక మెదక్ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీకి సిద్ధంగా ఉన్నారు.మరో సీనియర్ నేత కూడా పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎవరికి టిక్కెట్లు లభిస్తాయో కానీ మిగతా వారు సహకరిస్తారా లేదా అన్నది సస్పెన్స్ గా మారుతోంది.

# సింగరేణిలో కల్తీ కల్లు...



కరీంనగర్, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి: కల్లు సేవించి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా మృతి చెందారు. పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో చోటు చేసుకున్న ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని రేకెత్తించింది. గోదావరిఖని ఆర్యవైశ్య భవన్ సమీపంలో నిన్న రాత్రి ఒక్కరొక్కరుగా ఇద్దరు యువకులు కుప్పకూలి దుర్మరణం పాలయ్యారు. కల్లు మత్తులో ఇద్దరు కలిసి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో తొలుతగా రమేష్ అనే యువకుడు కుప్పకూలి కింద పడిపోయాడు. అతన్ని పైకెత్తి భుజాన వేసుకునే ప్రయత్నంలో నవీన్ అనే మరో యువకుడు కూడా కుప్పకూలి కింద పడిపోయాడు. స్థానికులు వీరిరువురిని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్కు తరలించగా, వారు అప్పటికే మృతి చెందినట్లు హాస్పిటల్ వైద్యులు ధ్రువీకరించారు. మృతుల ఇద్దరు మేస్త్రి పని చేసేవారుగా తెలియ వచ్చింది అడ్డగుంటపల్లిలోని ఓ ఇంటి నిర్మాణ పనులను నిర్వర్తించారు. పని పూర్తయిన అనంతరం సమీపంలోని దుకాణంలో ఇద్దరు కలిసి కళ్ళు సేవించినట్లు తెలిసింది. ఐతే, వీరు సేవించిన కల్లులో కల్తీ జరగడం వల్లే ఇద్దరు చనిపోయారని మృతుల బంధువులు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మృతులిద్దరూ నవీన్, రమేష్ ప్రాణ స్నేహితులు. ఈ ఇద్దరు తాపీ పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. పని ముగుంచుకుని ఇంటికి వెళ్లే క్రమంలో అడ్డగుంటపల్లిలోని నంబర్ వన్ కల్లు డిపోలో ఇద్దరు కలిసి కల్లు తాగారు. అనంతరం నవీన్, రమేష్ నడుచుకుంటూ ఇంటికి వెళుతున్నారు. ఆర్యవైశ్య నగర్ రాగానే రమేష్ కుప్పకూలాడు. వెంటనే నవీన్ కంగారుపడి, రమేష్ను ఎత్తుకుని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. అనంతరం నవీన్ కూడా తీవ్ర అస్వస్థతతో కిందపడిపోయాడు.చుట్టుపక్కల స్థానికులు గమనించి వీరిద్దరినీ గోదావరిఖని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఇద్దరు మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. దీంతో ఇరు కుటుంబాల్లో విషాద షాయలు అలుముకున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని, కళ్ళు దుకాణాన్ని సీజ్ చేశారు. అన్ని కోణాల్లో దర్యాప్తును కొనసాగిస్తున్నారు. పోస్ట్ మార్టం అనంతరం, వీరి మృతికి గల కారణాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు

# ఫ్రీ కరెంట్ భారం 4200 కోట్లు

హైదరాబాద్, జనవరి 19,ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో ఒకటైన ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చాలంటే ఏటా రాష్ట్ర ప్రభుత్వం రూ.4200కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని లెక్కించారు.అధికారంలోకి వస్తే ప్రతి నెలా 200 యూనిట్ల గృహావసర కరెంటు ఉచితంగా ఇస్తామన్న హామీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జనవరి ఒకటో తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణలో గృహావసర విద్యుత్తు కనెక్షన్లు కోటీ 31 లక్షల 48 వేలకు పైగా ఉన్నాయి.వీటిలో నెలకు 200 యూనిట్ల వరకు వాడే కనెక్షన్లు 1.05కోట్ల కనెక్షన్ల వరకు ఉన్నాయి. 200 యూనిట్లలోపు కనెక్షన్ల నుంచి నెలనెలా కరెంటు బిల్లులపై డిస్కంలకు సుమారు రూ.350 కోట్లు బిల్లులుగా వినియోగదారులు చెల్లిస్తున్నారు.ఇకపై కరెంటు ఉచితంగా ఇస్తే ఈ సొమ్మంతా పంపిణీ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణలో ఒక యూనిట్ కరెంటు సరఫరాకు సగటున రూ.7.07 ఖర్చు అవుతోంది. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారికి సగటు ధరకంటే తక్కువ ఛార్జీలే వసూలు చేస్తున్నట్లు పంపిణీ సంస్థలు చెబుతున్నాయి.నెలకు



రూ.350కోట్ల చొప్పున ఏటా రూ.4200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లిస్తేనే ఉచిత విద్యుత్తు సరఫరా సాధ్యమని అంచనా వేస్తున్నారు. విద్యుత్ కనీస ధర ప్రకారం చెల్లించాల్సి వస్తే ఈ మొత్తం పెరుగుతుంది.ఉచిత విద్యుత్ పొందడానికి అర్హత ఉన్న 1.05 కోట్ల ఇళ్ల వివరాలను నమోదు చేయడానికి ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ పథకంలో చేరే నియోగదారుల కనెక్షన్ల వివరాలన్నీ అందులో నమోదు చేస్తారు. ఎంత మందికి ఉచిత విద్యుత్ పథకాన్ని వర్తింప చేయాలనే దానిపై విధివిధానాలు త్వరలో ఖరారు చేయనున్నారు. మరోవైపు 200యూనిట్లలోపు వినియోగించే వారికి సోలార్ యూనిట్లను అందించే అవకాశాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది ప్రత్యేక పోర్టల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు హామీలను అమలు చేయగా.. మరో నాలుగు హామీలను నెరవేర్చేందుకు వరుస సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే ప్రజలకు ఉచిత విద్యుత్ పథకం అమలుకు ప్రభుత్వం కసరత్తులు మొదలు పెట్టింది. ఈ మేరకు ఎన్నికల వేళ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఈ పథకాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, పవర్ డిపార్ట్ మెంట్ అధికారులతో సమావేశాలు నిర్వహించగా ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్ తీసుకు రావాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పథకం అమలుకోసం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక వెబ్ సైట్ తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కాగా అదే తరహాలో తెలంగాణలోనూ కొత్త పోర్టల్ నిర్వహణకు ప్లాన్ చేస్తోంది.ఇక ప్రత్యేక పోర్టల్ పేరు నమోదు చేసుకునే సౌకర్యం కల్పించనుండగా.. ఉచిత విద్యుత్ కావాలంటే ఈ పోర్టల్ లో సర్వీస్ నెంబర్తో తదితర వివరాలు మెన్షన్ చేయాల్సి వుంటుందని తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో కోటి 31లక్షల 48 వేల గృహావసర విద్యుత్తు కనెక్షన్లు ఉన్నట్లు తెలుస్తుండగా.. 200 యూనిట్ల లోపు వాడుతున్న కనెక్షన్ల సంఖ్య కోటి 5లక్షలు ఉందని అధికారులు వెల్లడించారు.

# శాపంగా మారిన పార్థేనియం



వరంగల్, జనవరి 19, ప్రజాపాలన ప్రతినిధి: రైతుల పాలిట పార్థేనియం కలుపు మొక్క శాపంగా మారింది. పంట దిగుబడికి గండి కొట్టడంతో పాటు మనుషులను శ్వాసకోశ సంబంధిత రోగాల భారీన పడేలా చేస్తుంది పార్థేనియం మొక్క. ఈ మొక్క పంట పొలాల్లో విచ్చలవిడిగా పెరిగి రైతుల పంటలను నాశనం చేస్తుంది. ఇదిగో ఇక్కడ చూడ్డానికి తెల్లపూలతో అందంగా, వయ్యారంగా ఉన్న ఈ మొక్క పేరే పార్థేనియం మొక్క. దీనిని రైతులు ముక్కుపుల్ల వనం, వయ్యారిభామ మొక్కగా పిలుస్తారు. ముక్కుపుల్లవనంగా రైతుల భాషలో ఎక్కువగా ప్రాచుర్యంలో ఉంది. ఎందుకంటే దీని పువ్వులు ముక్కుపుల్ల ఆకారంలో ఉండడంతో ముక్కుపులవనంగా రైతులు పిలుస్తుంటారు. కలుపు మొక్కల్లో ప్రధానమైన కలుపు మొక్క వయ్యారిభామ.ఈ కలుపు మొక్క రైతుల పంటలను నాశనం చేస్తుంది. పంట పొలాల్లో విచ్చలవిడిగా పెరిగి పంట దిగుబడికి అడ్డుకట్ట వేస్తుంది. వయ్యారిభామ ఒక్క మొక్క కొన్ని లక్షల విత్తనాలను ఉత్పత్తి చేస్తుంది. దీని విత్తనాలు భూమి పై పడితే లక్షల్లో మొక్కలు మొలిచి పంట రూపంలో కనిపిస్తుంది. ప్రధానంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలతో పాటు పొలంగట్లపై విస్తారంగా మొలిచి రైతుల పంటలను నాశనం చేస్తుంది. ఈ మొక్కను అరికట్టడానికి రైతులు ఎంత ప్రయత్నం చేసిన సాధ్యం కావడం లేదు.కాలంతో సంబంధం లేకుండా వయ్యారిభామ మొక్క పంట పొలాల్లో విస్తారంగా పెరుగుతుంది. ఈ మొక్క అనేక పంట తెగుళ్లకు స్థావరంగా మారుతుంది. అనేక తెగుళ్లు వయ్యారిభామ మొక్క పువ్వుల నుంచి తెగుళ్ల వ్యాప్తికి కారణం అవుతుంది. రైతులు ఈ కలుపు మొక్కను పీకేసి తగలపెట్టడం జరుగుతుంది. దీని నివారణకు రైతులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోతుంది. వయ్యారిభామ మొక్క పంట దిగుబడితోపాటు మనుషులపై తీవ్ర దుష్ప్రభావాలను చూపుతుంది. ఈ మొక్క శ్వాసకోశ వ్యాధులకు కారణమం అవుతుంది. దీని పుప్పొడి మూడు కిలోమీటర్లు వ్యాపించి మనుషులు అనేక అలెర్జీల బారిన పడేలా చేస్తుంది. పశువులకు సైతం అనేక అలర్జీలకు కారణమవుతుంది.. వయ్యారిభామ కలుపు మొక్క. పంటకు తీవ్రహాని చేస్తుందని దీనిని కోసి దగ్ధం చేసినా ఫలితం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట దిగుబడికి అడ్డంకిగా మారడంతోపాటు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు.మరో రైతు మాట్లాడుతూ కలుపు మొక్కలకు కొట్టే గడ్డి మందు కొట్టిన ఈ మొక్క చనిపోవడం లేదని చెప్పారు. దీని నివారణకు ప్రభుత్వం మార్గాలను వెతకాలని రైతు కుమారస్వామి కోరుతున్నారు. అయితే ఈ మొక్క పంట పొలాల్లోనే కాదు. జనవాసాల మధ్య కూడా విచ్చలవిడిగా పెరుగుతుంది. ఇళ్ల చుట్టూ ప్రక్కల కనిపిస్తాయి. ఈ మొక్క పై రైతులకు తప్ప సాదారణ ప్రజలు తెలియదు. ప్రధాన కలుపు మొక్కల్లో పార్టీనియం మొక్క ప్రమాదకరమైన ముక్కని వ్యవసాయ శాస్త్రవేత్త ఉమారెడ్డి తెలిపారు ఈ మొక్క పంట దిగుబడికి తీవ్ర హాని చేయడంతో పాటు మనుషుల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు రావడానికి కారణం అవుతుందని ఆయన తెలిపారు రైతులు ఈ మొక్క ఎదుగుదల ప్రారంభంలోనే నివారించాలని చేతులతో ముట్టుకోవద్దని శాస్త్రవేత్త ఉమారెడ్డి రైతులకు సూచిస్తున్నారు.

# పాలమూరు బరిలో ఎంపీలపై విస్తృత చర్చ

మహబూబ్ నగర్ జనవరి 19,ప్రజాపాలన ప్రతినిధి:పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్రంలోని పార్టీలన్నీ పోటీకి సిద్ధమవుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు స్థానాలకు ప్రధాన పార్టీల నేతలు బరిలో నిలిచేందుకు రెఢి అయ్యారు. ఇప్పటికే టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్లకే మళ్లీ సీటు ఇస్తుందా? లేక అభ్యర్థులను మార్చుతారా అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో ఖంగుతిన్న ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇటివలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 14స్థానాల్లో గులాబీ పార్టీ గెలిచింది కేవలం రెండు స్థానాలు మాత్రమే. అందులో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అయితే, ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలుచుకోలేదు. ఈ నేపథ్యంలో దారుణ ఓటమి నుంచి కోలుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు భావిస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ పాలమూరు జిల్లాలోని ఎంపీ స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపీకపై బీఆర్ఎస్ పార్టీలో విస్తృత చర్చ నడుస్తోంది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడం, రెండు పార్లమెంట్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉండడంతో విజయం నల్లేరు మీద నడకే అయ్యింది. మహబూబ్ నగర్ ఎంపీగా మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీగా పోతుగంటి రాములు విజయం సాధించారు. ఇరువురు ఎంపీలు మెతక వైఖరి ఇతర కారణాలతో అటూ నియోజకవర్గంలో, ఇటూ అధిష్టానం మెప్పును సాధించడంలో ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేకపోయారు.మహబూబ్ నగర్ ప్రస్తుత ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మళ్లీ పోటీ చేస్తారా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలకు బలమైన అభ్యర్థులను బరిలో దించాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నేతల కోసం కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిన ఆల వేంకటేశ్వర్ రెడ్డిని మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేయాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీపై ఆల అసక్తి చూపలేదని తెలిసింది. బీఆర్ఎస్ అధిష్టానం పరిగణలో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజేందర్ రెడ్డిలు సైతం ఉన్నట్లు తెలుస్తోంది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎంపీ రాములును మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణరాష్ట్ర ప్రజలందరూ ఆ తల్లి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి మల్లు నందిని విక్రమార్క



మధిర జనవరి 19 ప్రజాపాలన ప్రతినిధి కృష్ణాజిల్లా విజయవాడలోని ఇంద్ర కీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ వాణి మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగా హనుమంతరావు, కౌన్సిలర్ కోన ధనికుమార్, సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ నెహ్రూ, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, టీవీ రెడ్డి, నిడమనూరు వంశీకృష్ణ, తన్నీరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పూజతో ప్రారంభం



ధనుష్, నాగార్జున అక్కినేని నటిస్తున్న మల్టీస్టారర్ చిత్రం కోసం చేతులు కలిపారు. ఈ చిత్రానికి శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి (ఏషియన్ గ్రూప్ యొక్క యూనిట్), అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్‌రావు నిర్మిస్తునారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమానికి సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు, భరత్ నారంగ్, జాన్వీ నారంగ్ తదితరులు హాజరయ్యారు. ధనుష్‌తో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించడంతో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. ఇద్దరు స్టార్స్‌ని బిగ్ స్క్రీన్‌పై కలసి చూడటాని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది. నికేత్ బొమ్మి డీవోపీగా పని చేస్తుండగా, రామకృష్ణ సబ్బని, మోనికా నిగోత్రే ప్రొడక్షన్ డిజైన్ నిర్వహిస్తున్నారు.

# చెంపదెబ్బకు వల వలా ఏడ్చేశాను: రష్మిక



రణబీర్ ఎంత పెద్ద స్టార్ హీరో..! అయినా అతడు ఒక అమ్మాయి చేత చెంప దెబ్బ తిన్నాడు. ఎమోషన్‌లో ఫెడీల్మని ఒకటిచ్చేసరికి చెంప పగిలింది. కొట్టింది ఎవరో కాదు.. రష్మిక మందన్న. ఎంత నేషనల్ క్రష్ అయినా తమ ఫేవరెట్ హీరోని చెంప దెబ్బ కొడితే అభిమానులు ఊరుకుంటారా? ఇదే టాలీవుడ్ లో అయితే రచ్చ రచ్చ అవుతుంది. బాలీవుడ్ లో కాబట్టి హిందీ అభిమానులు అర్థం చేసుకున్నారు! ప్చ్.. మరి ఆ చెంప దెబ్బ కొట్టినప్పుడు రష్మిక ఫీలింగ్ ఏంటి? అంటే.. ఇదిగో ఇప్పుడు ఇలా ఓపెనైంది. రష్మిక మందన్న యానిమల్ చిత్రంలో అద్భుత నటనతో కట్టి పడేసింది. రణబీర్ తో కొన్ని ఎమోషనల్ సీన్లలో అయితే అదరగొట్టేసింది. ఇదే స్పీడ్ లో రణబీర్ కపూర్‌ను చెంపదెబ్బ కొట్టిన విషయం తెల్సిందే. రష్మిక ఈ చిత్రంలో రణబీర్ కపూర్ భార్య పాత్రను పోషించింది. ఒక సన్నివేశంలో రణ్‌విజయ్ (రణ్‌బీర్)ని చెంపదెబ్బ కొడుతుంది. దాని గురించి తాజా ఇంటర్వ్యూలో రష్మిక ఓపెనైంది. ఈ తీవ్రమైన సన్నివేశం ఒకే టేక్‌లో చిత్రీకరించారని, సన్నివేశం పూర్తయిన తర్వాత తాను ఏడ్చేశానని తెలిపింది. "మొత్తం సీక్వెన్స్ ఒకటే టేక్ .. ఎందుకంటే నా పాత్రలో చాలా కదలికలు ఉన్నాయి. ఇది (చెంప దెబ్బ) ఊహించదగినది కాదు. నేను ఏం చేయబోతున్నానో నాకు తెలియదు. ఈ పరిస్థితిలో ఉన్న వ్యక్తి ఎలా ఫీల్ అవుతాడో దానిని అనుభూతి చెందాలని సందీప్ నాకు చెప్పాడు. నాకు ఇది మాత్రమే గుర్తుంది. యాక్షన్ .. కట్ మధ్య నాకు ఏమీ గుర్తు లేదు. నేను దానిని ప్రాసెస్ చేయలేను. నా మెదడు ఖాళీ(బ్లాంక్) అయింది"అని రష్మిక తెలిపింది. సన్నివేశం పూర్తయినా కానీ.. తాను ఇంకా ఆ క్షణంలోనే ఉండిపోయానని.. షాట్ పూర్తయిన తర్వాత కూడా ఏడుస్తూనే ఉన్నానని రష్మిక చెప్పింది. రణబీర్ వద్దకు వెళ్లి అతడు బాగున్నాడా? అని కూడా అడిగిందట.ఆ సీక్వెన్స్ తర్వాత నేను నిజంగా ఏడ్చాను. నేను అతడి(రణబీర్)ని చెంపదెబ్బ కొట్టాను.. నేను అతడిపై అరుస్తున్నాను.. గందరగోళం జరుగుతోంది.. ఇంతలోనే తేరుకుని నేను రణబీర్ వద్దకు వెళ్లి, అది సరేనా? బాగున్నారా?అని అడిగాను.. అని తెలిపింది. ఈ సన్నివేశాన్ని ఒకే టేక్‌లో చిత్రీకరించారని, మేము ఆ సన్నివేశ క్రమాన్ని సగం రోజులో పూర్తి చేసామని రష్మిక వెల్లడించింది.నేను దీన్ని ఇష్టపడ్డాను.. ఒక నటిగా ఇది గొప్పదని ఆ క్షణంలో నేను గ్రహించాను. దర్శకరచయితలు ప్రతిసారీ ఇలాంటి సన్నివేశాలను రాయరు. ఈ సినిమాలో ఈ సీక్వెన్స్ చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. నేనే ఆశ్చర్యపోయాను అని రష్మిక ఎమోషనల్ అయింది.యానిమల్ కథాంశం ఒక తీవ్రమైన వ్యక్తి చుట్టూ తిరుగుతుంది. అతడికి తండ్రి అంటే వల్లమాలిన ప్రేమ. తండ్రితో అతడి విషపూరిత సంబంధం చాలా ఎమోషన్ ని రగిలిస్తుంది. మెషిన్ గన్‌తో 200 మందిని కాల్చివేయడానికైనా వెనకాడని సీరియస్ పాత్ర అది.

# వరుణ్ తేజ్ కి బన్నీ క్యూట్ బర్త్ డే విషెస్!



టాలీవుడ్ హీరో, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ పుట్టిన రోజు నేడు. వరుణ్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదిక గా బర్త్ డే విషెస్ తెలిపారు. హ్యాపీ బర్త్ డే టు మై స్వీటెస్ట్ కజిన్ అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాక బన్నీ ఒక ఫోటో ను కూడా పోస్ట్ కి జత చేశారు. ఈ ఫోటో లో అల్లు అర్జున్, వరుణ్ తేజ్ లు సూపర్ స్టైలిష్ గా ఫోజులిచ్చారు. ఈ ఫోటో ఫ్యాన్స్ ను విశేషం గా ఆకట్టుకుంటుంది. మెగా హీరో వరుణ్ తేజ్ నెక్స్ట్ ఆపరేషన్ వాలెంటైన్ లో కనిపించబోతున్నారు. ఫిబ్రవరి 16, 2024న ఈ సినిమా ఆడియెన్స్ ముందుకు రాబోతుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తదుపరి పుష్ప 2 ది రూల్ లో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్ట్ 15, 2024 న థియేటర్ల లో రిలీజ్ కానుంది. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# స్వశక్తిని నమ్ముకున్నాను



రకుల్ ప్రీత్‌సింగ్

రకుల్ ప్రీత్‌సింగ్ ఒకప్పుడు టాలీవుడ్‌లో అగ్రశ్రేణి కథానాయిక. దాదాపు అందరి స్టార్స్ కాంబినేషన్‌లో నటించింది. తెలుగు మాత్రమే కాదు ఇతర దక్షిణాది భాషల్లో నటించి తనకంటూ ప్రత్యేకతను చాటుకుంది. ఆ తర్వాత కొత్త హీరోయిన్ల రాకపెరగడంతో రకుల్ లాంటి వారికి అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. అయితే ఈ పరిస్థితిని గ్రహించే రకుల్ బాలీవుడ్‌కు వెళ్లింది. హిందోలో ఆణె తొలి చిత్రం యారియాన్ (2013). ఆ ర్వాత అనేక చిత్రాల్లో నటించింది. అయితే బాలీవుడ్‌లో కూడా ఆశించిన స్థాయి విజయాలు ఆమెకు దక్కలేదు. కానీ నటిగా మాత్రం పేరు తెచ్చుకుంది.

హిందీ కెరీర్ పదేళ్లు పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియాలో సినిమా పోస్టర్ షేర్ చేస్తూ తనను ఆదరించిన ప్రేక్షకులకు, పరిశ్రమకు కృతజ్ఞతలు తెలిపింది. ఇప్పటి వరకు తన ప్రయాణం స్వశక్తిని నమ్ముకునే జరిగిందని, ఈ స్థాయికి చేరుకున్నానంటూ రకుల్ పోస్ట్‌పెట్టింది. భవిష్యత్తులో ఇంకా సాధించాల్సి ఉందని పేర్కొంది. కలల వెంట పరుగు ఆపే ప్రశ్నే లేదంటూ చెప్పుకొచ్చింది. తాజాగా రకుల్ నటించిన అయలాన్ సినిమా గతవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# ఫాంటసీ ప్రపంచం... భైరవకోన

హీరో సందీప్ కిషన్, విఐ ఆనంద్‌ల ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'ఊరు పేరు భైరవకోన'. రాజేష్ దండా నిర్మిస్తుండగా, అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. ఫిబ్రవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన వేడుకలో ట్రైలర్ విడుదల చేారు. సందీప్ కిషన్, వర్షా బొల్లమ్మ మధ్య ప్రారంభమైన ట్రైలర్ తర్వాత భైరవకోన అనే ఫాంటసీ ప్రపంచంలోకి ప్రేక్షకులని తీసుకెళ్ళింది. గరుడ పురాణంలో మాయమైన ఆ నాలుగు పేజీలే ఈ భైరవకోన అనే వాయిస్ పరిచయంతో భైరవకోన ఫాంటసీ ప్రపంచాన్ని చాలా అద్భుతంగా చూపించారు. ఫాంటసీ విజువల్ వండర్ ని అద్భుతంగా చూపించిన ట్రైలర్ అంచనాలు పెంచింది. సందీప్ కిషన్ మాట్లాడుతూ దర్శకుడు విఐ ఆనంద్ గారు అనుకున్న ప్రాజెక్ట్ అనుకున్నట్లుగా, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతి ఇవ్వాలని దాదాపు



రెండున్నరేళ్ళు ఈ చిత్రం కోసం ఒక బాధ్యతతో పని చేశాం. నిర్మాత అనిల్ సుంకర గారికి, రాజాకి, నాకు, సినిమాలో పని చేసి అందరికీ ఈ చిత్రం పెద్ద విజయం సాధించడం మా అందరికీ చాలా అవసరం. అన్నారుహీరోయిన్ వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ శేఖర్ చంద్ర చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. అన్నారు. హీరోయిన్ కావ్య థాపర్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షకులకు రోలర్ కోస్టర్ రైడ్ లాటి అనుభూతిని అందిస్తుంది. సీట్ ఎడ్జ్ థ్రిల్ ని ఇస్తుంది. అన్నారు. దర్శకుడు విఐ ఆనంద్ మాట్లాడుతూ.. ఊరు పేరు భైరవకోన నా కెరీర్ లో ఛాలెజింగ్ ప్రాజెక్ట్. ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వాలనేది నా భాధ్యత. ఊరు పేరు భైరవకోన ఆడియన్స్ కొత్త అనుభూతిని, ఎక్సయిమెంట్ ని ఇస్తుంది. సందీప్ నేను కలసి జర్నీ మొదలుపెట్టాం. మాకు సపోర్ట్ ఇచ్చిన నిర్మాతలు దొరకడం నా అదృష్టం. అన్నారు.నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ ఊరు పేరు భైరవకోన ప్రేక్షకులందరినీ అలరిస్తుంది. మంచి ప్రేమకథ. కామెడీ, ఫాంటసీ, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్ వున్నాయి. అంటూ హీరో సందీప్ కిషన్, దర్శకుడు విఐ ఆనంద్, టీం అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఎడారిలో తీసిన తొలి ఇండియన్ సినిమా



మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న సినిమా 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్‌తో పాటు అరబ్ నటుడు తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన 'గోట్ డేస్' నవల ఆధారంగా ఈ సినిమాను దర్శకుడు బ్లెస్సీ రూపొందించారు. మలయాళంలో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 10న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా నుంచి సెకండ్ పోస్టర్‌ను బాలీవుడ్ హీరో రన్వీర్ సింగ్ సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఇది తప్పకుండా చూడాల్సిన సినిమా.. అంటూ ఆయన పోస్టర్ రిలీజ్ సందర్భంగా క్యాప్షన్ రాశారు. ఈ సెకండ్ లుక్ పోస్టర్ ఎమోషనల్ గా ఉంది. ఒక ఆశతో సుదీర్ఘ ప్రయాణం సాగిస్తున్న కథానాయకుడి భావోద్వేగం అంతా ఆయన మొహంలో కనిపిస్తోంది. నజీర్ క్యారెక్టర్ లో పృథ్వీరాజ్ ఎంతగా ఒదిగిపోయారో ఈ పోస్టర్ చూపిస్తోంది. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ది గోట్ లైఫ్ (ఆడు జీవితం)లో చూపించబోతున్నారు. ఇది పూర్తిస్థాయిలో ఎడారిలో రూపొందు తున్న తొలి భారతీయ సినిమాఅని చిత్ర బృందం అంటోంది.

# తెలుగు సినిమాలో కమెడియన్ తనయ



జామీ లివర్

సినీరంగంలో నటీనటుల వారసులు సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. సెలబ్రిటి హోదాను ఎంజాయ్ చేస్తున్నారు. అదే భాషకు చెందిన నటులు వారి మాతృభాషలో పరిచయం కావడం విశేషం కాదు. కానీ, మరో భాషలో ఎంట్రీ ఇస్తేనే ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తాజాగా ప్రముఖ బాలీవుడ్ హాస్యనటుడు జానీలివర్ కుమార్తె జామీ లివర్ రెడీ అయింది. తెలుగులో రాజీవ్ చిలుక తెరకెక్కిస్తున్న 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాలో జామీ లివర్ నటించనుందని తెలిసింది. ఛోటా భీమ్ క్రియేటివ్ వర్క్స్ టీమ్ ఈ సినిమాకు పనిచేస్తోంది. జానీలివర్ బాలీవుడ్ నటుడు అయినప్పటికీ, ఆయన పుట్టి పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా కనిగిరిలోనే. జానీలివర్ బాలీవుడ్‌లో స్టార్ కమెడియన్‌గా వెలుగొందుతున్నారు. నాలుగు దశాబ్దాలకుపైగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తున్నారు. ఆయన నటవారసత్వాన్ని కూతురు జామి కొనసాగించనుంది. జామీ లివర్ ఇప్పటికే హౌస్‌ఫుల్ 4, సహా మరో మూడు హిందీ సినిమాల్లో నటించింది. ఓ వెబ్ సిరిస్, మ్యూజిక్ వీడియో కూడా చేసింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తెలుగు సినిమాలో అవకాశం రావడం పట్ల జామీ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989